కుత్సిత చరిత్రములనే వర్ణింప వలయును. కావుననే [illegible]ట్టింటి కవిశ్రేష్ఠులు [illegible] కుత్సితమార్గముల [illegible]కొనియే ప్రబంధము లను రచించుచు వచ్చిరి. ఈయభిప్రాయమును భట్టుమురారి కవి [illegible] [illegible] పరిహాస రామచంద్రుని గుణై [illegible]రేతాపద్ధతులని [illegible] అనినన 'అనర్ఘరాఘవ' మున [illegible]చియున్నాఁడు. కావ్యమాత్రమునకే యిది సాధారణధర్మము. అట్టియెడ విశేషించి ప్రాకృతకమున [illegible] రించు శ్రవ్యకావ్యములకంటెఁ ప్రజాసామాన్యము నాకర్షించు దృశ్యకావ్యముల కట్టి [illegible] దేశకత్వ మత్యంతావశ్యక మని చెప్ప నక్కఱ యుండదు. విద్యదా[illegible] కన్నారఁ గాంచిన దానఁ బ్రేమా[illegible]ముల్ప నెకదా. పామరులు [illegible]తము తామే బ యులు నాటకము [illegible] [illegible]చినప్పుడు ఆయా పాత్రముల మంచి చేష్టలను గూర్చి ముచ్చటించు కొనుచు నింటికిఁ బోవు చుండుట కాంచుచున్నాము. అందువలననాటకక[illegible]లు తాము కల్పించు ప్రతిపాత్రమును, తాము వెల్లడించు ప్రతిభావమును ప్రజల మనస్సుల నాకర్షించునవిగా నుండునట్లు ప్రయత్నించ వలయును. కావుననే కావలయును, పూర్వులు 'నాటకాంతం కవిత్వ' మ్మనిరి. [illegible]ని నఱిఁగిన యాలంకారికాభిప్రాయ మును బహిష్కరించుకొని శ్రీ [illegible] నారాయణరావు [illegible] విప్రనారాయణ నాటకమును [illegible]రించిరి. ప్రజాసామా [illegible] ముపదేశించుట ఈనాటకము యొక్క ముఖ్యో [illegible] 'ఇట్టిసాంఘికాచారములు [illegible]ష్టములని [illegible]

శ్రీరస్తు.

# విప్రనారాయణ నాటకము

## ప్రథమాంకము.

### రంగము 1. మధురయందలి యొకవీథి.

(ప్రవేశము: మదనుఁడు, మోహనుఁడు.)

మద:-మిత్రమా! మోహనా! ఏమి యీ గానప్రావీణ్యము! ఆవీణారమణీయ మృదుమధుర నిక్వాణవిభవము! సభాసదులు సమధికసమ్మదాశ్చర్యసంభృతభావవ్యక్త చిత్రములయాకృతి నుండిరి.

కం. కలకంఠంబుల నలసను
సలలితముగ నేర్చినట్టి సద్విద్యను పే
ర్మిలఁ బలికింపంగల యీ
జిలిబిలియొలుఁ గమ్రాతభంగిఁ జెన్నలరారున్.

మోహ:-ఆభోగినుల రూపరేఖావిలాసములుగూడ వారివిద్యానైపుణ్యమున కనురూపముగా నున్నవి.

మద:-వారిసౌందర్యమును వారి గానకళాప్రావీణ్యము వలె ననన్యసాధారణము.

సీ. అమృతాంశులోని నైర్మల్యము జాతెనా వద
నంబునఁ బవిరిగడ్డంబు మెఱయ
నర్కుఁగొంచెపుఁగప్పు నరుణాభ్రమునుబోలె
నీర్కావి ముసుఁగు మై నివ్వటిలఁగ
నిలువారుతమ్మిరేకుల తీవి ఫాలమ
ధ్యంబుపై నూర్ధ్వపుండ్రంబు దనర
శ్రీవైష్ణవజ్ఞాన సిద్ధిముద్రలు నా భు
జములందు శంఖ చక్రములు చెలఁగ,

గీ॥ నియతిఁబద్మాసనస్థుఁడై నేత్రయుగళి
మోడ్చి ధ్యాననిశ్చలత నమ్మురవిదారి
స్మరణ సంసక్త హృదయుఁడౌ సంయమీంద్రు
దర్శనమ్మశ్చ మనపాప తతులు తఱుఁగ.

ఆహా! మనమిక్కడనే యుండి యీతఁడు ధ్యానము నుండి మేల్కాంచు సమయమును నిరీక్షించి నమస్కరించి యీతని యాశీర్వాదముం బడయుదము.

విప్ర:- గీ. అభవ! యవ్యయ! వేదవేదాంతవేద్య!
ఆదికారణ! యద్వయ! యప్రమేయ!
సర్వభూతేశ! పరమాత్మ! సత్యరూప!
రంగ! వసియింపు మా యంతరంగమందు.

(దేవదేవీ మధురవాణులు విప్రనారాయణునకు నమస్కరింతురు. విప్రనారాయణుఁడు వారింజూచీ చూడక నిష్క్రమించును.)

దోఁటపనులనొనరఁ గలిగిన బుద్ధిరీతుల నేర్చుకొనుచున్నాఁ డీ వైష్ణవశిఖామణి. ఇదే దర్శనమునకు మంచి సమయము. (విప్రనారాయణుని సమీపించి) ఓ నియమానుషంగా! హరిపదరాజీవభృంగా! దీనగత్రా కృపాంతరంగా! దీనురాల నగు నన్ను రక్షింపుఁడు; రక్షింపుఁడు. (నమస్కరించును.)

విప్ర:- ఆస్తురాలా! లెమ్ము నీకు శుభమగుగాక. నీవెవ్వరవు? నీ యార్తికిఁ గారణమేమి? ఇయ్యెడకు నీవు రా. మేము నీకుఁ జేయవలసిన కార్యమేమి?

దేవ:- ఓ మునిసార్వభౌమా! నన్ను దేవదేవి యని యందురు. నేను విప్రకుల సంజాతను. నా కగ్రజ యొకతె గలదు. మేము శిశువులముగా నున్నప్పుడు దౌర్భాగ్యురాలగు మా జనని యొక దారిద్ర్యకారణమున మమ్ముఁ బోషింపఁ జాలక కాంచీనగరమందలి యొక వేశ్యకు మమ్ము విక్రయించెను. ఆ ముసలిగరాసు స్వప్రయోజనము నిమిత్తము మమ్ము నృత్యనాట్యసంగీతాది విద్యాధురీణలఁ జేసి, నా యగ్రజను కడు నింద్యమైన వేశ్యావృత్తియందుఁ జొనిపెను. నన్నుఁ గూడ నదివృత్తియందే ప్రవేశపెట్టఁ జూచెను గాని, నేను నాలుగక్షరము లెక్కువ నేర్చినదాన నగుటచే అమ్మనుగడ యూనదృతజుగుప్సాకర మని నాకుఁ దోఁప, నే నామె గృహము విడిచి మీ తిరువడిఘు నాశ్రయించి యొల్లయున నీదేవళ వలయునని వచ్చితి.

విప్ర:-మారుతం బింకను దీవ్రతరముగ వీచుచున్నది! అయినను వాన వెల్పుసూప దయ్యె. ఎలదోఁటగతి యేమయ్యెనో? మొయిలుమొత్తమ్ము లింకను నాకసమును గప్పియున్నవో లేక పలుచఁ బాఱుచున్నవో తలుపు దెఱచి చూచెదఁ గాక. (తలుపు దీసి చూచి) కాఱుక్రమ్మి జలదపటలము కొంచె మైనను బలుచఁ బాఱకున్నది. ఆహా! ఎంత ఱుం చెంత మించు! అయ్యో! పాపము! దేవదేవి తనకుటీరం బుత్పాటితంబు కాఁగ వాన గొట్టునం జిక్కి రావియుండ నిలిచి యున్నదే! (బిగ్గరగా) దేవదేవీ! దేవదేవీ! ఇందురమ్ము. వానకు సీతునకుఁ జిక్కి పొగిలెద వేల? ఇందు రమ్ము.

దేవ:- (తనలో) ఆహా! వసుధామర వల్లభుండు నన్ను రమ్మను మన్నవాఁడు! ఏమి నాభాగ్యము! శ్రీరంగధాముఁడు నాకభ్యుదయంబు చేకూర్చునా? (ప్రకాశముగ) వైష్ణవ శిరోమణీ! ఇదేవచ్చితి. (మాటతో విప్రనారాయణుని కుటీరములోనికిఁ బ్రవేశింపఁ దలుపు మూయఁబడును.)

విప్ర:-భక్తురాలా! నీ యుటజం బుత్పాటితం బైయుండ నన్నొక్కసారి పిలిచి యుండ రాదా? మదీయ దీప్యమాన గేహ ముండఁ జెంజడిం జిక్కి పొగుల నేల? వజవజ వణఁకుచున్నావు. కడుఁ దడిసితివి. కొమ్మా నాశాటిని. ధరింపుమా దీనిని. (శాటినిచ్చును.)

రంగ:-విటకంటకి పంపిన సందేశహారుఁడను. నన్ను రంగనాథుఁడందురు. విటకంటకి మిమ్ముల గంచికి రావేఁడుచున్నది.

విప్ర:-ఏమి యాశ్చర్యము!

రంగ:-మీయింట లేకపోవుటచేత దేవదేవి దిగులుఁగలదై పడుచున్నదనియు, మీరు వచ్చినఁగాని యామెహృదయము తాపము తీఱదనియు విటకంటకి నుడివి, మిమ్ముల నెట్లయినను త్వరలో రాఁబ్రార్థించెను.

విప్ర:-విటకంటకికి బుద్ధి మాఱి యుండనోవు! ఆమె నావెంట నాభార్యను బంపును గాబోలు. ఏమి నాభాగ్యము! ఈ రంగనాథుఁడు నాపాలిటి శ్రీరంగనాథుఁడై వచ్చి నాకీ శుభసందేశమును దెలుపు చున్నాఁడు. (గర్భాలయము వైపు తిరిగి) ఓశ్రీరంగేశ్వరా! ఇది యంతయు నీమహిమయే దేవా! (తలవంచి నమస్కరించును. రంగనాథుఁ డంతర్ధాన మగును.)

రంగనాథా! నీవు కాంచీపురము విడిచి యెన్నాళ్లాయె? (ప్రక్కకుఁ జూచి) ఈ బాలుఁ డెందుఁబోయె? అయ్యో! రంగనాథా! రంగప్పా! రంగయ్యా! (ఆశ్చర్యముతోఁ గొంత నడచి యావల నీవలఁ జూచి బిగ్గరగా) రంగ! రంగా! శ్రీరంగా! (భయాశ్చర్యములతో) ఆహాహా! ఈమహాసర్పము కవాట రంధ్రము గుండ గర్భాలయము లోనికిఁ బోవుచున్నది! రంగనాథా! నీమహిమ మెఱుంగ శక్యము గాదు. (తూర్పుదిక్కు చూచి) ఓహో!

